ప్రజాశక్తి
ఆదివారం 13 ఆగస్టు 2023 5 అనంతపురం



నిత్యం అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

పోలీసులు నిత్యం అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని ఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. శనివారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఏమి చేయాలో ఏమి చేయకూడదన్న విషయాలపై దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని గ్రామాల వారీగా తాజా పరిస్థితులపై ఆరా తీశారు. అక్రమ మద్యం, ఇసుక, మట్కా, గుట్కా, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలపై నిఘా వేయాలన్నారు. గ్రామాల్లోని తాజా పరిస్థితులు, అవాంఛనీయ సంఘటనలు తలెత్తే అవకాశం ఉంటే ముందస్తు సమాచారం సేకరించాలన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ సిఐలు జాకీర్ హుస్సేన్, ఇందిర, ఎస్పీ హెడ్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



ఎస్పీ శ్రీనివాసరావు

ఎన్నికల విధుల్లో..

అలసత్వంపై కలెక్టర్ సీరియస్..!

◆ ఇద్దరు బిఎల్‌ఓలపై సస్పెన్షన్ వేటు ◆ మనస్తాపంతో ఒకరు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఇంటిఇంటి ఓటరు సర్వే విషయంలో అలసత్వం వహించిన ఇద్దరు బూత్‌లెవల్ అధికారులపై అనంతపురం జిల్లా కలెక్టర్ గౌతమి కొరడా ఝళిపించారు. ఇద్దరు బూత్ లెవల్ అధికారులను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులిచ్చారు. ఇందులో పశు సంవర్ధకశాఖలో అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీనాథ్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించడం చర్చనీయాంశమైంది. ఇదిలాగుండగా ఓటరు జాబితా సవరణను చేపట్టేందుకు జులై 21వ తేది నుంచి ఆగస్టు 21వ తేది వరకు నెల రోజుల వ్యవధిలో ఇంటింటికెళ్లి ఓటరు జాబితాపై సర్వే చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర మంతటా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం అనంతపురం జిల్లాలోనూ ప్రారంభమైనప్పటికీ చాలా నెమ్మదిగా సర్వే సాగుతోంది. ఈ నేపథ్యంలో ఓటరు సర్వేపై ఈనెల ఎనిమిదవ తేదీన జిల్లా కలెక్టర్ గౌతమి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఇంకా కొంత మంది అధికారులు ఓటరు సర్వేపై కదలికలేదని గుర్తించారు. ఎక్కడెక్కడ ఇంతవరకు కదల్లేదో వివరాలు అందజేయాలని ఆయా మండలాల తహశీల్దార్లకు ఆదేశించారు. వారిచ్చిన నివేదిక ప్రకారం చూస్తే వజ్రకరూరు మండలంలోని పోలింగ్ స్టేషన్ 63 కమలపాడులో ఇంత వరకు ఇంటింటి సర్వే మొదలు కాలేదు. అదే మండలంలోని పోలింగ్ స్టేషన్ 80 గడేహోతూరులోనూ సర్వే మొదలు కాలేదు. దీంతో సర్వే చేపట్టని కమలపాడు బూత్ లెవల్ అధికారి శ్రీనాథ్, జక్కల వెంకటేశ్‌పై చర్యలకు కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యంగానున్న ఇద్దరినీ సస్పెండ్ చేస్తూ శుక్రవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు.

తొమ్మిది రోజుల్లో 54శాతం పూర్తయ్యేనా..!

జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు నెల రోజుల వ్యవధిలో ఇంటింటి సర్వే పూర్తి చేయాలని ఎన్నికల సంఘం సూచించింది. అయితే అనంతపురం జిల్లాలో ఇప్పటి వరకు 46 శాతమే పూర్తయ్యాయి. 19.39 లక్షల మంది ఓటర్లు ఉంటే 8.92 లక్షల మంది ఓటర్ల పరిశీలన పూర్తయింది. అంట 46 శాతం పరిశీలన పూర్తయ్యింది. ఇంకా 56 శాతం జరగాల్సి ఉంది. ఇప్పటికి 22 రోజులు పూర్తయ్యాయి. ఇక మిగిలింది కేవలం తొమ్మిది రోజుల గడువు మాత్రమే ఉంది. ఈ తక్కువ సమయంలో ఇంటింటి సర్వే పూర్తవడం సాధ్యమా అన్నది ప్రశ్నార్థకంగా ఉంది. ఒకవైపు సిబ్బంది అలసత్వమవుతే.. మరోవైపు సాంకేతిక సమస్యలూ ఉన్నాయి. సర్వయర్ సమస్యల వల్ల అనుకున్నంత వేగంగా సర్వే ముందుకు సాగడం లేదన్న అభిప్రాయం సిబ్బంది నుంచి వ్యక్తమవుతోంది. మరోవైపు ఎన్నికల సంవత్సరం కావడంతో రాజకీయ పార్టీలు ఓటర్ల జాబితాపై దృష్టి సారించాయి. తప్పిదాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు, ప్రత్యారోపణలు సాగుతున్నాయి.

బూత్‌లెవల్ అధికారి శ్రీనాథ్ ఆత్మహత్యాయత్నం

ఓటర్ల సర్వే పనిలో అలసత్వం వహించినందుకు కలెక్టర్ అతడిపై సస్పెన్షన్ వేటు వేయడం జరిగింది. దీనికి మనస్తాపం చెందిన శ్రీనాథ్ శనివారం నాడు ఆయన నివాసముంటున్న వజ్రకరూరు మండలంలోని గూళ్యపాల్యంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకున్నాడు. ఇది గుర్తించిన తోటి వారు శ్రీనాథ్‌ను చికిత్స నిమిత్తం గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతపురం నగరంలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. శ్రీనాథ్‌ది చెన్నేకొత్తపల్లి స్వగ్రామం. విదుల్లో భాగంగా వజ్రకకరూరు మండలంలోని గూళ్యపాలెంలో ఉంటున్నారు. మూడు రైతు భరోసా కేంద్రాలకు ఇన్‌ఛార్జీగానున్న శ్రీనాథ్ పని ఒత్తిడితో ఓటరు జాబితా సర్వేలో పాల్గొనలేదని సమీప బంధువులు చెబుతున్నారు. ఈ విషయం చెబుతున్నా అధికారులు తనపై చర్యలు తీసుకున్నారన్న మనస్థాపనంతోనే ఆత్మహత్యా యత్నం చేసినట్టు ఆయన తరుపు బంధువులు ఆరోపిస్తున్నారు.



ఆత్మహత్యకు యత్నించిన పశు సంవర్ధకశాఖ ఉద్యోగి శ్రీనాథ్

హెచ్ఎల్‌సి నిర్వహణపై ప్రభుత్వం నిర్లక్ష్యం

◆ 14న ఎస్ఇ కార్యాలయం ఎదుట ధర్నా ◆ సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

హెచ్ఎల్‌సి కాలువ నిర్వహణ పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈ నెల 14వ తేదీన హెచ్ఎల్‌సి ఎస్ఇ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ తెలిపారు. శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగభద్ర డ్యాం నుంచి హెచ్ఎల్‌సికి నీరు విడుదల చేసిన వారం రోజుల్లోనే కాలువకు గండిపడిందన్నారు. బొమ్మనహాల్ మండలం ఉంతకల్లు గ్రామ సమీపంలో హెచ్ఎల్‌సి కాలువకు గండిపడి నీరు లీకేజీ అవుతున్న ప్రాంతాన్ని సిపిఎం పరిశీలించినట్లు తెలిపారు. జిల్లా ఏకైక సాగునీటి వసతి ఉన్న హెచ్ఎల్‌సి కాలువ నిర్వహణ అత్యంత నిర్లక్ష్యానికి గురైందన్నారు. 14 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఆధునీకరణ పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడానికి పాలకుల అశ్రద్ధ ప్రధాన కారణమన్నారు. కర్నాటక రాష్ట్రంలోని 105 కిలోమీటర్ల కాలువ ఆధునీకరణ పనులు సంవత్సరంలోపు పూర్తి చేస్తే మన కాలువ పనులు ఇన్ని సంవత్సరాలుగా ఎందుకు పూర్తి కాలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం తుంగభద్ర నది పైబాగాన కురిసిన వర్షాల వల్ల డ్యాంకు నీరు చేరడంతో మన వాటా ప్రకారం రోజు మూడు వేల క్యూసెక్కులు తీసుకునే అవకాశం ఉందన్నారు. కాలవ సామర్థ్యం సరిగా లేకపోవడంతో రోజుకు వెయ్యి క్యూసెక్కులకు మించి తీసుకునే పరిస్థితి లేదన్నారు. ఒక వైపు వర్షాభావంతో మూడోవంతు సాగుభూమిలో పంటలు వేయలేదన్నారు. మరోవైపు తుంగభద్రలో నీరు ఉన్న తెచ్చుకోలేని దుస్థితి ఉండడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరే కారణం అన్నారు. కాలువ నిర్వహణకు అవసరమైన సిబ్బంది లేరని, రిటైర్ అయిన వారి స్థానంలో కొత్త నియామకాలు లేవన్నారు. నీరు వచ్చిన తరువాత కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ కింద లష్కర్‌లను రోజువారి కూలీలుగా తీసుకుంటున్నారని తెలిపారు. రోజు కూలీ రూ.350 ఇస్తున్నారని తెలిపారు. గతంలో పని చేసిన కాంట్రాక్ట్ కార్మికులకు సంవత్సరం తరువాత వేతనాలు ఇచ్చిరని తెలిపారు. ఇంత అస్తవ్యస్తంగా కాలువ నిర్వహణ ఉంటే పంట పొలాలకు నీరు ఎలా అందుతుందన్నారు. జిల్లా ప్రజాప్రతినిధులు తక్షణం స్పందించి కాలువ నిర్వహణకు అవసరమైన నిధులు, సిబ్బందని తక్షణమే ఏర్పాటు చేయించేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. హెచ్ఎల్‌సి కాలువ నిర్వహణ పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా 14వ తేదీన కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న ధర్నాలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



వి.రాంభూపాల్

తాగునీటి సమస్య పరిష్కరించాలని

జాతీయ రహదారి దిగ్బంధం

ప్రజాశక్తి-ఉరవకొండ

పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వివిధ కాలనీలకు చెందిన మహిళలు శనివారం స్థానిక అనంతపురం–బళ్లారి జాతీయ రహదారిని దిగ్బంధించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ 20 రోజులకు ఒకసారి కూడా నీటిని సరఫరా చేయలేకపోతున్నారన్నారు. అనేక రోజులుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులకు గురవుతున్నామని అధికారులు, నాయకులకు తెలియజేసినా పట్టించుకున్న పాపానపోలేదన్నారు. తాగునీరు లేకపోతే ఎలా జీవించాలని ప్రశ్నించారు. సమస్య పరిష్కరించే వరకూ ఆందోళన విరమించమని భీష్మించుకుని కూర్చున్నారు. దీంతో పెద్దసంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఉరవకొండ ఎస్ఐ వెంకటస్వామి సిబ్బందితో చేరుకుని మహిళలతో చర్చించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించకపోతే మరోసారి జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.



అనంతపురం-బళ్లారి జాతీయ రహదారిపై ఆందోళన చేస్తున్న మహిళలు

నూతన జాతీయ విద్యావిధానంతో అన్నివిధాలా నష్టం

ఎస్‌టిఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

కేంద్రంలో మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప డిమాండ్ చేశారు. శనివారం యుటిఎఫ్ కార్యాలయంలో ఎస్‌టిఎఫ్ఐ 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎస్‌టిఎఫ్ఐ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యావిధానం బిజెపి పాలిత రాష్ట్రాలు అమలు చేయకపోయినప్పటికీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏకపక్షంగా అమలు చేస్తూ విద్యారంగంలో విధ్వంసాన్ని సృష్టిస్తోందన్నారు. బిజెపి ప్రభుత్వం విద్యారంగంలో కాషాయీకరణ వ్యాపారీకరణ మతోన్మాద విధానాలను చొప్పించి తన రాజకీయ అజెండా అమలు చేయడం కోసం ఏకపక్షంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. దీన్ని అనేక మంది విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాల నేతలు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ ఏకపక్షంగా నూతన జాతియ విద్యా విధానాన్ని అమలు చేయడానికి దేశవ్యాప్తంగా ఎస్‌టిఎఫ్ఐ భాగస్వామ్య సంఘాలు వ్యతిరేకిస్తూ ఈ రోజు అన్ని జిల్లా కేంద్రాల్లో పట్టణ కేంద్రాల్లో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్‌వివి రమణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.గోవిందరాజులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవేంద్రమ్మ, నాగేంద్ర, మండల బాధ్యులు గంగాధర, శేషప్ప, గౌస్కాన్, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్‌టిఎఫ్ఐ నాయకులు

విద్యారంగం సమస్యలపై పోరాటాలు

కలెక్టరేట్ ఎదుట ధర్నాలో ఫ్యాప్టో నేతలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ ఎస్.సిరాజుద్దీన్, సెక్రటరీ జనరల్ లింగమూర్తి, నాయకులు కోటేశ్వరప్ప, గోవిందరాజు డిమాండ్ చేశారు. శనివారం ఫ్యాప్టో ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్యారంగం సంక్షోభంలో పడిందన్నారు. ప్రభుత్వం అశాస్త్రీయమైన విధానాల వల్ల ప్రభుత్వ పాఠశాలల నుంచి నాలుగు లక్షల మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం ప్రయివేట్ పాఠశాలలకు వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేసిన జాతీయ విద్యా విధానం, 3,4,5 తరగతుల విలీనంతో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేక తరగతి గదులు వెలవెలబోతున్నాయని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులను భయాందోళనలకు గురి చేస్తున్నార న్నారు. వెంటనే విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు రఘురామ్‌రెడ్డి, ఎన్ రమణారెడ్డి, నరసింహులు, కులశేఖర్ రెడ్డి, సూర్యుడు, చంద్రశేఖర్, వెంకటేష్, పురుషోత్తం, ఎస్‌వివి.రమణయ్య, శ్రీనివాస్‌రెడ్డి, జయరామిరెడ్డి, పెద్దన్న, వెంకటరత్నం, ఎస్.రామాంజనేయులు, బాల మురళి, రవీంద్ర, గోపాల్‌రెడ్డి, కృష్ణమూర్తి, శంకరమూర్తి, రాజశేఖర్, కృష్ణమోహన్, జావేద్, ఫణిభూషణ్, నాగరాజు, శంకర్, జార్జ్, అహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న ఫ్యాప్టో నాయకులు

నత్తనడకన హెచ్చెల్సీ గండి పూడ్చివేత

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలోని హెచ్ఎల్‌సి కెనాల్ 113 కిలోమీటర్ వద్ద గురువారం రాత్రి పడిన గండి పూడ్చివేత పనులు నత్తనడకన సాగుతున్నాయి. శుక్రవారం నుంచి కణేకల్ డిఇ మద్దిలేటి ఆధ్వర్యంలో పనులు చేస్తున్నా నేటికీ పూర్తి కాకపోవడం వల్ల స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుకుకేవలం పదిమంది, ఐదుగురు కూలీలను పెడితే దాదాపు 9 అడుగుల లోతులో ఉన్న గండిని పూడ్చటం ఎలా సాధ్యమవుతుందని అంటున్నారు. వరినాట్లకు సమయం ఆసన్నమైన నేపథ్యంలో నీటి విడుదలలో ఇలా జాప్యం చేస్తే ఎలా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా వరి నారు ముదిరిపోయే ప్రమాదం ఉందని భయపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి త్వరితగతిన గండిని పూడ్చి సాగునీరు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



మట్టి కట్లను పరిశీలిస్తున్న ఇరిగేషన్ శాఖ డిఇ మద్దిలేటి

నిందితులకు శిక్ష పడేలా చేయాలి : ఎస్పీ

అనంతపురం క్రైం : నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేయాలని ఎస్పీ కె.శ్రీనివాసరావు సిబ్బందికి సూచించారు. శనివారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని కోర్టు కానిస్టేబుళ్లతో సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రాధాన్యత కేసులు, కోర్టు తీర్పులు, లాంగ్ పెండింగ్ కేసులు, లోక్ అదాలత్ కేసులు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డిజిపి సంకల్పం మేరకు 'కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్'కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి కేసులో శిక్ష పడేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒక కేసులో శిక్ష పడితే ఇంకో నేరం జరగకుండా వీలుంటుందన్నారు. నేరస్థుల్లో భయం కలిగేలా శిక్షలు ఉండాలన్నారు. శిక్ష పడేందుకు చర్యలు తీసుకోవడంలో కోర్టు కానిస్టేబుళ్లు కీలక భూమిక వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్.రామిరెడ్డి, లీగల్ అడ్వయిజర్ విష్ణువర్ధన్‌రెడ్డి, డీసీఆర్‌బి సీఐ విశ్వనాథ్‌చౌదరి, ఎస్ఐ సుమన్, జిల్లాలోని కోర్టు కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఎఎస్ఐలు పాల్గొన్నారు.

మానవత్వం మెండుగా.. ఆపదలో అండగా..

కానిస్టేబుల్ కిరణ్ కుటుంబానికి నెలజీతం సాయం

ప్రజాశక్తి-తాడిపత్రి

మానవత్వమే మెండుగా.. ఆపదలో అండగా.. నిలుస్తూ తన ఔదార్యాన్ని చాటుకున్నాడు కానిస్టేబుల్ భాస్కర్. తాడిపత్రి సబ్ డివిజన్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ భాస్కర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కానిస్టేబుల్ కిరణ్ కుటుంబానికి తన నెల జీతం రూ.50వేలను అందజేశారు. ఇటీవల అనంతపురం టౌన్ రుద్రంపేట బైపాస్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎఆర్ కానిస్టేబుల్ కిరణ్ మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయన భార్య అనిత ప్రస్తుతం తీవ్ర గాయాలతో బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, వైద్యం కోసం ఎక్కువ ఖర్చు అవుతోంది. విషయం తెలుసుకున్న తాడిపత్రిలో కానిస్టేబుల్ భాస్కర్ ఒకనెల వేతనాన్ని డీఎస్పీ గంగయ్యకు శనివారం నగదును అందజేశారు. నెలవేతనాన్ని అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్న భాస్కర్‌ను డిఎస్పీతోపాటు పోలీసులు అభినందించారు.



డీఎస్పీ గంగయ్యకు నగదును అందజేస్తున్న కానిస్టేబుల్ భాస్కర్

నేడు పుస్తకావిష్కరణ

అనంతపురం : నగరంలోని టవర్‌క్లాక్ వద్ద ఉన్న ఎన్‌జిఓ హోంలో 'అనంత కరువు.. ఇనుప గజ్జెల తల్లి' పుస్తకాన్ని ఆదివారం ఆవిష్కరించనున్నట్లు విశాలాంధ్ర బుక్‌హౌస్ విశ్రాంత మేనేజరు చెట్ల ఈరన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ శాంతినారాయణ, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత బండి నారాయణస్వామి, ఎఎఫ్ ఎకాలజి సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు.

21న కలెక్టరేట్ ఎదుట ధర్నా : ఎన్‌పిఆర్‌డి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

వికలాంగులకు రూ.6వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాకు వికలాంగులు పాల్గొని జయప్రదం చేయాలని ఎన్‌పిఆర్‌డి జిల్లా గౌరవాధ్యక్షులు ఓ.నల్లప్ప, జిల్లా అధ్యక్షులు వసంత్ కుమార్, జిల్లా కార్యదర్శి ఎం.రామయ్య పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో వేలాది మంది విభిన్న ప్రతిభావంతులు వివిధ కేటగిరీల కింద ఉన్నారని తెలిపారు. 2016 విభిన్న ప్రతిభావంతుల చట్టం ప్రకారం 21 రకాలుగా వికలాంగత్వం కలిగి వారు ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఐదు రకాల వికలత్వం గుర్తించేందుకు మాత్రమే డాక్టర్లు ఉన్నారని, మిగిలిన 16 వాటికి తగిన డాక్టర్లు సిబ్బంది లేకపోవడం వలన వేలాది మంది అర్హత ఉన్నప్పటికీ వికలత్వం ధ్రువీకరణ పత్రం పొందలేకపోవడం వల్ల పెన్షన్ ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా పోతున్నాయని తెలిపారు. ఈనేపథ్యంలో వికలాంగుల పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ 21న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి జిల్లా నాయకులు సోమశేఖర్, శ్రీనివాసులు, చెన్నమల్ల, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌పిఆర్‌డి జిల్లా గౌరవాధ్యక్షులు ఓ.నల్లప్ప

త్వరలో ప్రజలే తిరగబడతారు..

మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

కడప సెంట్రల్ జైల్లో 'అంగళ్లు' ఘటన బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

నిర్బంధ వ్యతిరేక చర్యలకు కాలం చెల్లిందని, ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేసే రోజులు దగ్గరలో ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి అన్నారు. శనివారం అంగళ్లు, పుంగనూరు, ఘటనలో బాధితులు, వారి కుటుంబాలను కడప సెంట్రల్ జైల్లో పరామర్శించారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమాయకులైన పార్టీ కార్యకర్తలపై కేసులు నమోదు చేసి, వారిని వేధించడం ఎంతవరకూ సబబు అన్నారు. ఆరోజు వివిధ కారణాలతో మీటింగ్ రాని వారిపై కూడా కేసులు నమోదు చేసి హింసిస్తున్నారంటే, పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. కార్యకర్తలు భయం భయంగా బతకాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, మంత్రి పెద్దిరెడ్డి ఒకటే తెలుసుకోవాలని, కాలం ఎప్పుడూ ఒకేలాగా ఉండదని, వచ్చే ఎన్నికల్లో టిడిపి జెండా ఎగురవేసి మా సత్తా ఏంటో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రొద్దుటూరు ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, దేవళ్ల మురళి, సుధాకర్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, టిడిపి ప్రొద్దుటూరు ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, టిడిపి నాయకులు

'అనంతలక్ష్మి'లో ప్రాంగణ నియామకాలు

అనంతపురం : అనంతలక్ష్మి కళాశాలలో బెంగళూరుకు చెందిన ఆల్ ఎస్ఇసి టెక్నాలజీస్ కంపెనీ ప్రతినిధులు శనివారం ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఇందులో భాగంగా చివరి సంవత్సరం ఎంబిఎ చదువుతున్న 55 మందిని ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మూర్తిరావ్ ఖోకలే తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీకి చెందిన హెచ్ఆర్ మేనేజర్ కిరణ్‌కుమార్, సచిన్, కళాశాల ప్రాంగణ నియామకాలు, నైపుణ్యాభివృద్ధి సంచాలకులు సురేంద్రనాయుడు, ఛైర్మన్ అనంతరాముడు, వైస్ ప్రిన్సిపాల్ రామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితుడికి పరామర్శ

పుట్లూరు : వారం రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చిన పుట్లూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు బాలిగారి కులశేఖర్‌రెడ్డిని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. అనంతరం ఆరోగ్య పరిస్థితిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో టిడిపి నాయకులు కోమటికుంట్ల కులశేఖర్‌రెడ్డి, ఎస్.గూడూరు విజయకుమార్‌రెడ్డి, గోపురాసుపల్లి రవికుమార్‌రెడ్డి, బాలాపురం రామచంద్రారెడ్డి, ఎల్‌కె.చిన్నారెడ్డి, మల్లికార్జునరెడ్డి, వెంకటరాముడు, రామచంద్రనాయుడు, తదితరులుఉన్నారు.

Before the Permanent Lokadalat For Public Utility Services: Ananthapuramu
P.L.A.C.No:33/2021

Between:
Canara Bank Clock Tower Branch, Ananthapuramu, Rep by its Chief Manager **...Petitioner**
And
Kavali Mohammed Mosin Basha and anothers **...Respondants**

Notice to Respondant No:1

R1:Kavali Mohammed Mosin Basha S/o Kavali Khader Basha, R/of D.No:12-1-411, Ashok Nagar, 1st Cross, Urdu School Road, Ananthapuramu.
పై నెంబరు కేసులో 1వ రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తం 22/08/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
కె.రమేష్‌బాబు
అడ్వకేట్, అనంతపురం సెల్:9885315589

In the court of the Ist Addl.Junior Civil Judge : Ananthapuramu
O.S.No:134/2022

Between:
S.Indiramma **...Plaintiff**
And
K.Naseema Bhanu **...Defendant**

Notice to Defendant

To
K.Naseema Bhanu W/o Late Noor Mahammad, Junior Asst.K.S.R.Junior Collage, Ananthapuramu city & Dist
పై దావాలో అర్జీదారురాలు నీపైన దావా బాకీ మొత్తము వసూలు చేసుకొనుటకు దావా వేసి ఉన్నది. ఇందులకు నీకేమైన ఆక్షేపణలున్న యెడల పై కోర్టు వారి ఎదుట 26/09/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు ఖుద్దున గానీ వకీలు ద్వారా గానీ తెలుపుకొనవచ్చును.లేనంతట నీ పరోక్షమందు తీర్మానించబడును.

(By order of the court)
T.RANGA REDDY,
Advocate For Plaintiff, Ananthapuramu

IN THE COURT OF HON'BLE IV ADDL. DISTRICT JUDGE CUM FAMILY COURT, AT :: SANGAREDDY
IA NO. **254** OF **2022**
IN
IA NO. **715** OF **2015**
IN
O.S.No. **3** OF **2009**

Between:-
PatlollaSadhan Reddy & another
...Petitioner / Petitioners / Plaintiffs.
A N D
Patlolla Mahipal Reddy & others
...Respondents / Respondents / Defendants.

1. P. Rama Devi W/o P. Rajashekhar Reddy, Occ: House wife, R/o: H.NO: LIG-77, APHB Colony, Ananthapur Town & District, A.P.

R-113.

WHERE AS the Petitioners / Plaintiffs have filed above Petition in IA No.254 of 2022 to restore the petition in IA No.715 of 2015 in OS No.3 of 2009 against you and others, which is pending before the IV Addl. District Judge cum Family Court, at Sangareddy. The said Petition is posted to **16-08-2023** for your appearance. You are hereby required to appear in the Court on that day at **10.30** A.M. either in person or Pleader, failing which the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT//
M. ANTHAIAH,
Advocates,
Sangareddy - Town & District.
Cell:9032815639 & 9490184879.

In the court of the IIIrd Addl.Junior Civil Judge (Excise court): Ananthapuramu
I.A.No:345/2022 in O.S. No:1318/2022

Between:
Rayavaram Lakshmi Naidu **...Petitioner/Plaintiff**
And
Shaik Khasim and another **...Respondants/Defendants**

Notice to Respondant No:1 and 2

To
R1:Shaik Khasim S/o Hussain Saheb, R/at D.No:9-333, Back Side of Anjaneya Swamy Temple, Papampeta,, Kalyanadurgam Road, Ananthapuramu.
R2:Shaik Mabu S/o S.Nasruddin, R/of D.No:4-1469, Near Peddamma Temple, Papampeta,, Kalyanadurgam Road, Ananthapuramu.
పై నెంబరు పిటీషన్ ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 31/08/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఎన్.పి.శ్రీనివాసులు,
అడ్వకేట్, అనంతపురం సెల్:9440753607

In the court of the IIIrd Addl.Junior Civil Judge (Excise court): Ananthapuramu
I.A.No:345/2022 in O.S. No:1318/2022

Between:
Rayavaram Lakshmi Naidu **...Petitioner/Plaintiff**
And
Shaik Khasim and another **...Respondants/Defendants**

Notice to Respondant No:1 and 2

To
R1:Shaik Khasim S/o Hussain Saheb, R/at D.No:9-333, Back Side of Anjaneya Swamy Temple, Papampeta,, Kalyanadurgam Road, Ananthapuramu.
R2:Shaik Mabu S/o S.Nasruddin, R/of D.No:4-1469, Near Peddamma Temple, Papampeta,, Kalyanadurgam Road, Ananthapuramu.
పై నెంబరు పిటీషన్ ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 31/08/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఎన్.పి.శ్రీనివాసులు,
అడ్వకేట్, అనంతపురం సెల్:9440753607

In the court of the IIIrd Addl.Junior Civil Judge (Excise court): Ananthapuramu
O.S. No:1318/2022

Between:
Rayavaram Lakshmi Naidu **...Plaintiff**
And
Shaik Khasim and another **...Defendants**

Notice to Defendant No:1 and 2

To
D1:Shaik Khasim S/o Hussain Saheb, R/at D.No:9-333, Back Side of Anjaneya Swamy Temple, Papampeta,, Kalyanadurgam Road, Ananthapuramu.
D2:Shaik Mabu S/o S.Nasruddin, R/of D.No:4-1469, Near Peddamma Temple, Papampeta,, Kalyanadurgam Road, Ananthapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 23/08/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఎన్.పి.శ్రీనివాసులు,
అడ్వకేట్, అనంతపురం సెల్:9440753607

In the court of the IIIrd Addl.Junior Civil Judge (Excise court): Ananthapuramu
O.S. No:1318/2022

Between:
Rayavaram Lakshmi Naidu **...Plaintiff**
And
Shaik Khasim and another **...Defendants**

Notice to Defendant No:1 and 2

To
D1:Shaik Khasim S/o Hussain Saheb, R/at D.No:9-333, Back Side of Anjaneya Swamy Temple, Papampeta,, Kalyanadurgam Road, Ananthapuramu.
D2:Shaik Mabu S/o S.Nasruddin, R/of D.No:4-1469, Near Peddamma Temple, Papampeta,, Kalyanadurgam Road, Ananthapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 23/08/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఎన్.పి.శ్రీనివాసులు,
అడ్వకేట్, అనంతపురం సెల్:9440753607

In the court of the prl.Junior Civil Judge : Ananthapuramu
O.S.No:359/2021

Between:
Availikonda Pothulaiah **...Plaintiff**
And
B.Pothulaiah **...Defendant**

Notice to Defendant

To
B.Pothulaiah S/o B.Yerri Swamy, R/of D.No:2-26, Vimala Farook Nagar, Rudrampeta, Ananthapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 05/09/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి.ఆనంద్ కుమార్,
అడ్వకేట్, అనంతపురం సెల్:9441180868

In the court of the prl.Junior Civil Judge : Ananthapuramu
O.S.No:359/2021

Between:
Availikonda Pothulaiah **...Plaintiff**
And
B.Pothulaiah **...Defendant**

Notice to Defendant

To
B.Pothulaiah S/o B.Yerri Swamy, R/of D.No:2-26, Vimala Farook Nagar, Rudrampeta, Ananthapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 05/09/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి.ఆనంద్ కుమార్,
అడ్వకేట్, అనంతపురం సెల్:9441180868

In the court of the prl.Junior Civil Judge : Ananthapuramu
O.S.No:398/2022

Between:
Bonam Venkataramana **...Plaintiff**
And
Bodapati Anjineyulu (Died by his Leagal Representatives) 1.Bodapati Lakshmi Devi
2.Bodapati Seethatamudu **...Defendants**

Notice to Defendant No:1and 2

D1:Bodapati Lakshmi Devi
W/o Late B.Anjineyulu
D2:Bodapati Seetharamudu
S/o Late B.Anjineyulu Both are R/of D.No:1-956, Teachers Colony, Rudrampeta, Bypass, Ananthapuramu Town.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 12/09/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి.ఆనంద్ కుమార్,
అడ్వకేట్, అనంతపురం సెల్:9441180868

In the court of the prl.Junior Civil Judge : Ananthapuramu
O.S.No:398/2022

Between:
Bonam Venkataramana **...Plaintiff**
And
Bodapati Anjineyulu (Died by his Leagal Representatives) 1.Bodapati Lakshmi Devi
2.Bodapati Seethatamudu **...Defendants**

Notice to Defendant No:1and 2

D1:Bodapati Lakshmi Devi
W/o Late B.Anjineyulu
D2:Bodapati Seetharamudu
S/o Late B.Anjineyulu Both are R/of D.No:1-956, Teachers Colony, Rudrampeta, Bypass, Ananthapuramu Town.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 12/09/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి.ఆనంద్ కుమార్,
అడ్వకేట్, అనంతపురం సెల్:9441180868

క్రీడలతో మానసికోల్లాసం : సిఐ

ప్రజాశక్తి-తాడిపత్రి


పతకాలు సాధించిన బాలికలతో సిఐ అమీద్‌ఖాన్

క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని సిఐ హమీద్‌ఖాన్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో బాలికల అథ్లెటిక్స్ నిర్వహించారు. ఈ పోటీల్లో తాడిపత్రి ప్రాంతంలోని 20 పాఠశాలల బాలికలు పాల్గొని ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం కల్పించడమే కాకుండా విద్య, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్ ఉంటుందన్నారు. అలాగే ఆర్డీటీ సంస్థ అథ్లెటిక్స్ నిర్వహిస్తూ విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తుండడం అభినందనీయమన్నారు. ఆర్డీటీ ఎటిఎల్ రామాంజనేయులు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లాస్థాయిలో ఈనెల 27, 28, 29వ తేదీల్లో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వంద మీటర్లు సహిత కెజిబివి తాడిపత్రి, 200 మీటర్లు, 400 మీటర్లు జయమాలిని, లాంగ్‌జంప్ శివ జ్యోతి కేజీబీవీ తాడిపత్రి, షాట్‌పుట్ పల్లవి కేజీవీబీ పప్పూరు, 400 మీటర్లు రిలే మౌనిక, జోష్నా, భాను సాధించి విజేతలుగా నిలిచారు. అనంతరం విజేతలకు అతిథులు ద్రవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ధరణిబాబు, ఎస్‌టిఎల్ సావిత్రి, ఓబులేసు, ఆర్డీటీ క్రికెట్ కోచ్ భార్గవ్, ఏరియా సిబ్బంది, పిఇటిలు, తదితరులు పాల్గొన్నారు.

చెస్ పోటీల్లో 'భాష్యం' ప్రతిభ

ప్రజాశక్తి-గుంతకల్లు



చెస్ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

పట్టణంలోని సెయింట్ పాల్ ఆంగ్ల మాధ్యమం పాఠశాలలో శనివారం జరిగిన ఇంటర్ చెస్ పోటీల్లో భాష్యం పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపల్ భార్గవి అభినందించారు. సీనియర్ విభాగంలో శ్రీవేధా, నక్షత్ర, భవదీప్, పృథ్వీరాజ్, జూనియర్ విభాగంలో పల్లవి, కౌషిక్ విజేతలుగా నిలిచారని పిఇటిలు మాధవి, సురేష్ తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-ఉరవకొండ


చర్చాగోష్టిలో పాల్గొన్న వక్తలు

పర్యావరణాన్ని కాపాడటంలో సమాజంలో ఉన్న మనందరి బాధ్యత అని అనంతపురానికి చెందిన సామాజిక, పర్యావరణవేత్త అనిల్ పిలుపునిచ్చారు. జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు పిలుపుమేరకు శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ మమత అధ్యక్షతన సామాజిక అంశాలు, పర్యావరణ పరిరక్షణపై ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని మనం కాపాడితే ఆ ప్రకృతి సృష్టిలో ఉన్న సమస్త జీవరాసులను కాపాడడానికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకుని తమతోపాటు సమస్త జీవరాసులు బతకడానికి చేతనైనంత సమాజసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మొక్కలను నాటి సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జైకిసాన్ ఫౌండేషన్ సభ్యులు, జూనియర్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సామాజికవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

రాయదుర్గం : పట్టణంలోని బళ్లారి రోడ్డులో ఉన్న రామవృష్ణ వృద్ధాశ్రమంలో శనివారం అన్నదానం చేశారు. లయన్స్ క్లబ్ క్యాంప్ ఛైర్మన్ పొరాళు ధనార్జన కుమార్తె శృతి జన్మదినం సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేశారు. ముందుగా కేక్ కోసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు అంబాజీరావు, ఉపాధ్యక్షులు కెఆర్ మోహన్, కోశాధికారి సత్యనారాయణ, క్లబ్ సభ్యులు రవికుమార్, శ్రీనివాసరావు, కాలిక్, శంకర్ బాబు, జయంతి సురేష్, పోరాళు గోవర్ధన్, శ్రీపాద మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎం బిల్డర్స్ చేయూత

అనంతపురం : నగర శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఎఆర్ కానిస్టేబుల్ కిరణ్ కుటుంబానికి ఎస్ఆర్ఎం బిల్డర్స్ చేయూతనందించింది. ఈ ప్రమాదంలో కిరణ్ అక్కడిక్కడే మృతిచెందాడు. భార్య అనిత బెంగళూరు ఆసుపత్రిలో ప్రాణాప్రాయస్థితిలో ఉంది. విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఎం బిల్డర్స్, డెవలపర్స్ యజమానులు శివరామాంజులరెడ్డి, హరిప్రసాద్‌చౌదరి రూ.2,36,200 నగదు అందజేశారు.

సంక్షోభంలో విద్యావ్యవస్థ



అనంతపురం కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో విద్యావ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోయిందని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర అన్నారు. శనివారం ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో అభివృద్ధి చేస్తుంది గోరంత, ప్రచారంలో మాత్రం కొండంతగా ఉందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్లు ప్రభుత్వమే అమ్ముకోవడం దుర్మార్గంగా ఉందని, 107, 108 జీవోలు తక్షణం రద్దు చేయాలన్నారు. ప్రతిభ గల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను శాశ్వతంగా దూరం చేయడానికి ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు.ముఖ్యమంత్రి స్పందించి విడుదల చేసిన 107, 108 జీవోలను రద్దు చేసి నూతన వైద్య కళాశాలల్లో 100 శాతం సీట్లను కన్వీనర్ కోటా కింద భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎఫ్ నగర అధ్యక్షులు సాయి, నాయకులు గురుసాయి, శివ కుమార్ నాయుడు, సిద్ధు, గురు శివ, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.


విద్యుత్ అధికారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి : ఎమ్మెల్యే అనంత

అనంతపురం : అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో విద్యుత్ సమస్యలు తలెత్తకు ండా చూడాలని ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆర్అండ్‌బి అతిథిగృహంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నియోజకవర్గం లో ఇప్పటి వరకూ నిర్వహించి న గడప గడపకూ మ న ప్రభుత్వంలో తన దృష్టికి వచ్చిన విద్యుత్ సమస్య లు, పరిష్కారాలపై సమీక్షించారు. విద్యుత్ స్తంభాల మార్పు, కొత్త స్తంభాల ఏర్పాటు, ఇళ్లపై నుంచి విద్యుత్ తీగలు వెళ్తుండడం తదితర సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. ఎక్క డ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, ఉన్నతాధికారు లతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఎలక్ట్రికల్ ఇఇ రమేష్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

నేడు విద్యార్థులకు పోటీలు

ఉరవకొండ : పట్టణంలోని సెంట్రల్ హైస్కూల్ ప్రాంగణంలో నేడు (ఆదివారం) జిల్లాస్థాయి సేపత్‌తక్రా పోటీలు నిర్వహించనున్న ట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, క్రీడా సంఘం జిల్లా అధ్యక్షులు సప్తగిరి మల్లికార్జున శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో జిల్లావ్యాప్తంగా 25 బాల బాలికల జట్లు పాల్గొననున్నట్లు తెలిపారు.

వైభవంగా శ్రీవారి పల్లకిసేవ

ఉరవకొండ : మండలంలోని పెన్నఅ హోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవసేవ శనివారం సాయంత్రం వైభవం గా సాగింది. ఇందులో భాగంగా శ్రీదేవి, భూదేవి స మేత నరసింహస్వామి ఉత్సవమూర్తుల ను ప్రత్యే కంగా అలంకరించారు. అనంతరం శోభా యమా నంగా అలంకరించిన పల్లకిలో కొలువుదీర్చి ఆల యం చుట్టూ ప్రదక్షిణ చేశారు. ఉత్సవాన్ని తిలకిం చేందుకు పెద్దఎత్తున భక్తులు హాజరయ్యారు. ఆలయ ఇఒ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

వైసిపి నాయకుడి మృతికి నివాళి

కుందుర్పి : మండల పరిధిలోని ఎనమలదొడ్డి వైస్ ఎంపిపి బిజి.సోమనాథ్ (58)కి మంత్రి ఉషశ్రీచరణ్ శనివారం నివాళులర్పించారు. సోమనాథ్ శనివారం రాత్రి గుండెపోటుతో మృతిచె ందిన విషయం తెలుసుకున్న మంత్రి గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మహదే వమ్మ, తనయుడు విజయ్‌కుమార్, ఎంపిపి కమల నాగరాజు, జడ్పిటిసి రాధాస్వామి, సింగిల్‌విండో ఛైర్మన్ వన్నూర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ జడ్పిటిసిలు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం

అనంతపురం : నాసా జాబితాలో అవకాశం దక్కించుకుని తమ ప్రతిభను ప్రపంచ స్థాయిలో చాటిన కాలువగడ్డలోని తాడిపత్రి బ్రాంచికి చెందిన విద్యార్థిని ఎస్.శిరీషా ఆదర్శంగా నిలిచిందని శ్రీ చైతన్య విద్యాసంస్థల అనంతపు రం జోన్ ఎజిఎం సుబ్బారెడ్డి కొనియాడారు. ఈమే రకు శనివారం స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విద్యార్థినితో పాటు తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీచైతన్య ఎంతో పటిష్టంగా ఉండి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు బాబు, విశ్వనాథ్, కోఆర్డినేటర్ రాధాకృష్ణనాయుడు, డీన్సు నాగార్జున, నాగరాజు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


జాతీయ పతాకాన్ని చూపుతున్న విద్యార్థిని శిరీషా

నేరాలు ఘోరాలు

టైర్ పేలి యువకుడు మృతి

అనంతపురం క్రైం : టైరుకు గాలి పెడుతుండగా పేలి యువకుడు మృతిచెందిన ఘటన శనివారం నగరంలోని గుత్తి రోడ్డులో చోటు చేసుకుంది. త్రీటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. స్థానిక జాకీర్ కొట్టాలకు చెందిన నూర్‌మహ్మద్ కుమారుడు ఎస్.ఫయాజ్ గుత్తి రోడ్డులో ఉన్న గౌసిల్వారా పంచర్ షాప్‌లో పని చేస్తున్నాడు. ఇందులో భాగంగా శనివారం లారీ టైరుకు పంక్చర్ వేసి గాలి పెడుతుండగా ఒక్కసారిగా పేలింది. ఆ తాకిడికి ఫయాజ్ ఎగిరి వెనుక ఉన్న గాలి మిషన్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

స్థల వివాదంలో యువకుడిపై దాడి

గుత్తి : మున్సిపాలిటీ పరిధిలోని కెపిఎస్ ఫ్యాక్టరీ వద్ద తలెత్తిన స్థల వివాదంలో శనివారం ఓ యువకుడిపై కొందరు దాడికి పాల్పడ్డారు. దస్తగిరి, తరుణ్ లో మధ్య స్థల వివాదం నెలకొంది. ఇరువర్గాలు వాదనకు దిగారు. అనంతరం పోలీస్ స్టేషన్లో ఆశ్రయించారు. దీంతో సీఐ ఎం.వెంకటరామిరెడ్డి ఇరువర్గాలకు సర్దుకొపోవాలని, గొడవపడరాదని హెచ్చరించారు. అయితే తమకు అనుకూలంగా పోలీసులు చెప్పలేదని నెపంతో పోలీస్ స్టేషన్ సమీపంలో దస్తగిరి కుమారుడు మెహరాజ్‌పై తరుణ్ మరో నలుగురు కర్రతో దాడికి పాల్పడ్డారు. దాడికి పాల్పడ్డ వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.

పట్టుబడిన మద్యం కాల్చివేత

గుత్తి : పెద్దవడుగూరు, గుత్తి మండలాల్లో అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ మద్యాన్ని సెబ్, సివిల్ పోలీసులు శనివారం దహనం చేశారు. సెబ్ అడిషనల్ ఎస్పీ, సీఐ బి.వరలక్ష్మి ఆధ్వర్యంలో పట్టణ శివారులోని అటవీ ప్రాంతంలో పలు బాక్స్‌ల్లోని మద్యంపై పెట్రోల్ పోసి నిప్పంటించి దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సెబ్ ఎస్ఐ మహమ్మద్‌అలీ, సివిల్ ఎస్ఐ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ రంగనాథన్‌కు నివాళి


రంగనాథన్‌కు నివాళులర్పిస్తున్న గ్రంథాలయ సిబ్బంది

అనంతపురం కలెక్టరేట్ : జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో దేశంలో మొట్ట మొదటి గ్రంథాలయ అధికారి ఎస్ఆర్.రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పి.రమా, ఉప గ్రంథాలయ అధికారిణి వి.సుబ్బరత్నమ్మ, సిబ్బంది ఇంతియాజ్ అహమ్మద్, కావేరి, సరస్వతమ్మ, నాగభూషణ, వివిధ శాఖల గ్రంథపాలకులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

పివికెకెలో ప్రాంగణ నియామకాలు


ఉద్యోగాలు సాధించిన పివికెకె విద్యార్థులు

అనంతపురం : స్థానిక రుద్రంపేటలో ఉన్న పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రముఖ ప్రఖ్యాత హెచ్‌సిఎల్ సంస్థకు సాంకేతిక సేవలందించే ప్రధాన సంస్థ మెయిన్ టెక్ ప్రయివేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో 68 శాతం పైగా మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బండి రమేష్‌బాబు మాట్లాడుతూ కంప్యూటర్ సర్వర్స్, ఆపరేటింగ్ సిస్టమ్స్, యునిక్స్, నెట్ వర్కింగ్, ట్రబుల్ షూటింగ్ వంటి వివిధ అంశాలపై ఉన్న 38 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ పల్లె కృష్ణకిషోర్, ప్రాంగణ నియామక అధికారి భానుకిరణ్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, సంస్థ ప్రతినిధి కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ ఎకానమీ వైపు అడుగులు వేయాలి


అనంతపురం : నేటి యువత గ్రీన్ ఎకానమీ వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐక్యరాజ్య సమితి అవార్డు గ్రహీత బిసాటి భరత్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక నెహ్రూ యువ కేంద్రంలోని చైల్డ్ ఫండ్ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యుజన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గ్రీన్ ఎకానమీపై అవగాహన పెంచుకుని దేశాన్ని ఆర్థికంగా, అభివృద్ధి చేయడంలో భాగస్వాములు కావాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన యువతను సన్మానించి పతకాలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఓ.ప్రణతి, నెహ్రూ యువ కేంద్రం డిడిఒ శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.విష్ణుప్రియ, చైల్డ్‌ఫండ్ లక్ష్మణ్‌మూర్తి, అరవింద్, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ జయమారుతి, ఎన్ఎస్ఎస్ అవార్డు గ్రహీత మోహన్‌రెడ్డి, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు తుకారాం, శీను, శేషాద్రి, హర్ష, రాజా, రుపానంద్, చైల్డ్ ఫండ్ సభ్యులు అమర్నాథ్, రవీంద్రనాయక్, తదితరులు పాల్గొన్నారు.



ఆశల జూదం ఆడలేక

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

నిత్యం కరువుకు నిలయమైన అనంతపురం జిల్లాలో రైతులు ఏటా వర్షాన్ని నమ్ముకోవడం పంటలు సాగు చేయడం... నష్ట పోవడం పరిపాటిగానే మారుతూ వచ్చింది. కొన్ని దశాబ్ధాలుగా ఇదే తీరు. ఎన్ని ఇబ్బందులు, కష్టాలొచ్చినా భూమి మాత్రం బీడు పెట్టకుండా ఏటా పంట వస్తుందన్న నమ్మకంతో ఆశల జూదం ఆడుతూ వచ్చాడు. అయితే క్రమక్రమంగా చూస్తే జిల్లాలో రైతులకు వర్షాధారాన్ని నమ్ముకుని సాగు చేయడంపై ఆసక్తి తగ్గిపోతున్నట్టు కనిపిస్తోంది. అందులో ప్రధానపంట అయిన వేరుశనగ పూర్తిగా తగ్గిపోతూ వస్తోంది. ఈ దశబ్ధకాలంలో వేరుశనగ సాధారణ సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోతూ వస్తుండటమే అందుకు ఉదాహరణ. ఒకప్పుడు ఉమ్మడి అనంతపురం జిల్లాలో 23 లక్షల ఎకరాల వరకు కూడా వేరుశనగ పంట సాగైన దాఖలాలున్నాయి. అయితే అది క్రమంగా తగ్గుతూ సాధారణ సాగే 11 లక్షల ఎకరాలకు పడిపోయింది. ఈ సంవత్సరం అది కూడా సాగయ్యే అవకాశాలు కనిపించడం లేదు. సాధారణ సాగు ఐదారు లక్షల ఎకరాలకు కూడా చేరలేదు. అంటే తక్కువ అనుకున్న దానిలోనూ సగమే వేరుశనగ విత్తనం పడింది. ఎందుకంటే ప్రకృతి వైపరిత్యాల ప్రభావం ఒకవైపు అయితే పెరుగుతున్న పెట్టుబడులు అందుకు తగ్గట్టు గిట్టుబాటు ధర లేకపోవడంతో వేరుశనగపై అనంతపురం జిల్లా రైతాంగానికి ఆసక్తి తగ్గిపోతున్నట్టు కనిపిస్తోంది. ఈ సంవత్సరమైతే రెండు జిల్లాలో కలిపి 40 శాతానికిపైగా భూమి ఇప్పటికీ బీడుగానే ఉంది. నీటి వసతి ఉంటే తప్ప పంటలు సాగుకు రైతులు సమయత్తమవడం లేదు పెట్టుబడి పెట్టి నష్టపోవడం అప్పుల ఊబిలో చిక్కుకుని ఆత్మహత్యలు చేసుకునే కంటే ప్రత్యామ్నాయంపై దృష్టి సారిస్తే బాగుంటుందన్న ఆలోచనతో జిల్లాలో క్రమక్రమంగా ఇతర వృత్తుల వైపు మల్లుతున్న వారూ ఉన్నారు. నీటి వసతి ఉన్న చోట కూడా రైతులు పంటల సాగుకు ఒకటికి,రెండు సార్లు ఆలోచిస్తున్నారు. ఈ రకంగా అత్యధికంగా పండే టమోట పంట కూడా తక్కువగానే సాగైంది. జిల్లాలో 40 వేల ఎకరాల్లో ఈ పంటలు సాగయ్యేచోట సగానికి సగం పడిపోయింది. దీంతో జూన్ నుంచి జిల్లాలో టమోటా దిగుబడులు రావాల్సిన చోట రాలేదు. దీంతో మొన్నటి వరకు టమోట పంటకు డిమాండ్ ఏర్పడటంతో కిలో రూ.వందపైగా ధర పలికింది. ఇది చూసి పంటలు సాగు చేసిన తరువాత కోతలకు వస్తున్న సమయంలో ధర తగ్గిపోయి కిలో రూ.20కు చేరవ అవుతోంది. ఇలా రైతులు ప్రకృతి వైపరీత్యాలు, అటు గిట్టుబాటు ధరల్లేక వ్యవసాయం నుంచే తప్పుకునేందుకు కూడా సిద్ధమవుతున్నారు. ఈ ఏడాది చూస్తే జూన్ నుంచి జులై మాసం వరకూ



వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఆగస్టులో ఒక మోస్తరు వర్షం పడినప్పటికీ ఇంకా సగం మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. రైతులను ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిమాండ్ చేశారు.. వర్షాభావ పరిస్థితులకు తోడు తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ద్వారా సాగునీరైనా తీసుకుందామంటే కాలువల గట్లు బలహీనంగా ఉన్నాయి. నీరు రావడం ప్రారంభమైందో లేదో అప్పుడే గండ్లు పడ్డాయి.తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ పరిస్థితి దయనీయంగా ఉన్నా మరమ్మత్తులు చేపట్టే పరిస్థితి కూడా ప్రభుత్వానికి లేకుండాపోయింది. ఈ రకంగానూ రైతులకు తీరని నష్టమే జరుగుతోంది. ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై పూర్తి స్థాయిల నిర్లక్ష్యం చేస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ఇది వరకే టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల పర్యటన చేపట్టిన విషయం తెలిసిందే.

పకడ్బందీగా ఓటరు జాబితా

ప్రజాశక్తి-శింగనమల

పకడ్బందీగా ఓటరు జాబితా తయారు చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల అధికారిణి సుధారాణి సూచించారు. శనివారం మండలవ్యాప్తంగా చేపట్టిన ఓటరు సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 21వతేదీలోపు ఓటరు జాబితా సర్వేను పూర్తి చేయాలన్నారు. ఇందులో భాగంగానే ఆదివారం కూడా స్పెషల్ డ్రైవ్ చేయున్నుట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఈశ్వరమ్మ, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ రామకృష్ణ, విఆర్ఒ తాతయ్య, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : తప్పులు లేకుండా ఓటరు జాబితా తయారు చేయాలని తహశీల్దార్ మోహన్‌కుమార్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో బిఎల్ఒలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా గ్రామాల్లో ఇంటి నెంబర్‌తోపాటు మరణించిన వారి పేర్లను తొలగించలేదన్నారు. వాటిని క్షున్నంగా పరిశీలించి తొలగించాలన్నారు.

రాయదుర్గం : పట్టణంలో చేపట్టిన ఓటరు జాబితా సర్వేను తహశీల్దార్ మారుతి శనివారం పరిశీలించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.